



గురువులు


రమణ మహర్షి

స్వామి తత్వము








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్థం మహానుభావులైన **తెలుగు భక్తి** వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **తెలుగు భక్తి** వారి వెబ్ సైట్: http://www.telugubhakti.com/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో **తెలుగు భక్తి** వెబ్ సైట్ వారు అందించటం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు వారికి గలవు,కనుక వారిని సంప్రదించగలరు.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

తెలుగు భక్తి వారి వెబ్ సైట్:

http://www.telugubhakti.com/



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.




రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

స్వామిత్వము



[శ్రీ రమణ మహర్షి బోధ]

మా నాన్నగారు **శ్రీ కోటంరాజు జనార్దన రావు** గారి జన్మ దినము [29 April] సందర్భముగా మనః స్ఫూర్తిగా వారి పాదపద్మములకు అంజలి ఘటిస్తూ ఈ స్వామిత్వమును వారికి అంకిత మొనరుస్తున్నాను .

-కోటంరాజు శ్రీ నివాసరావు.

భగవాన్ శ్రీ రమణ మహర్షి అంటేనే ఒక అఖండ జ్ఞాన జ్యోతి స్వరూపము. ఆ జ్ఞానము ఆది ఎక్కడో అంతము ఎక్కడో తెలియని అఖండమైన జ్ఞానము. భగవాన్ 1879 వ సం|| ము డిసెంబరు మాసమున 29 అర్ధరాత్రి సుమారు ఒంటి గంట అనగా 30 డిసెంబర్ పునర్వసు నక్షత్రములో భువిపై అవతరించిన పరమపురుషుడు. వారికి వెంకటేశ్వరుడని పేరు పెట్టినారు. అది వెంకటరామన్ గా మారి రమణుడని ముద్దుగా పిలువబడినారు. వీరిని 'శ్రీ కుమారస్వామి' అవతారముగా భావించేవారు . వారు తరచుగా సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి వెళ్తూ ఉండే వారు. వీరికి ఒక అన్నగారు మరియు ఒక తమ్ముడు, చెల్లెలు కలరు. తండ్రి చనిపోవుటచే తన పినతండ్రి వద్ద పెరిగినారు. అరుణాచలమంటే సాక్షాత్తు భగవంతుడనే భావం వీరికి ఉండేది. శ్రీ రమణులకు 16 సం || ల వయస్సులోనే ఏ గురువు మరియు గురూపదేశము లేకుండానే ఆత్మానుభూతి పొందిన మహనీయులు. బ్రహ్మానుభూతి పొందిన పిదప వారి జీవితమే మారి పోయినది. ఒకసారి వారి అన్నగారు మందలించుటచే ఆ మందలింపు

ఈశ్వరుని పిలుపుగా తలంచి, ఇల్లు వదిలి అరుణాచలమునకు 3 రూపాయలతో ఎన్నో కష్టాలు పడి అరుణాచలమునకు వెళ్ళి కోవెల ముందు నిలబడి "అప్పా ! నీ ఆజ్ఞామేరకు వచ్చానని" స్వామికి విన్నవించుకొనినారు. ఎటువంటి నమస్కార ముకాని, ప్రదక్షిణలు గాని సాష్టాంగ దండము గాని

చేయక తన తండ్రిని కౌగిలించుకున్న విధముగా ఆ అరుణాచలేశ్వరుని కౌగిలించుకొనినారు . తన చేతిలో ఉన్న భక్ష్యాల పొట్లాలు ప్రక్కనున్న కోనేటి లో విసిరి తలపై ఉన్న జుట్టు సమర్పించుకుని తాను కట్టు కున్న వస్త్రంలో ఒక పీలిక మాత్రమే కౌపీనముగా కట్టుకుని మిగిలిన వస్త్రాన్ని, మిగిలిన ద్రవ్యాన్ని ప్రక్కనున్న కోనేటి లో పారవేసినారు. తాను సాక్షాత్తు ఆ అరుణాచలేశ్వరుని సుపుత్రుడు కావుననే వర్ణాతీతుడు . ఒంటిపైన జంధ్యాని కూడా తీసి కోనేటిలో పారవేసినారు. అప్పటి వరకు స్నానం లేకఉన్న ఆ మహనీయుని రాక చూసి, ఆ తల్లి గంగమ్మ ఉప్పొంగి ఆనంద బాష్పములను ఒకసారిగా కుంభవృష్టితో కురిపించినది. ఆ గ్రామములొ ఎప్పటినుంచో వర్షాలు లేవు. భగవాన్ రాక వల్ల ఆ రోజు పుష్కల నీరు ప్రవహించినది . ఒక్క కౌపీనము తప్ప ఏది ఉపయోగించక ఎండ, వాన మరియు చలిని లెక్కచేయక ధ్యాన నిష్టలో నిమగ్నుడై ఆ గ్రామ ప్రజలకి కనువిప్పుకలిగించి, ఆ గ్రామ ప్రజలు వెంకట రామన్ ఒక సామాన్యమైన వ్యక్తి కాదని సాక్షాత్ భగవానుడే అని నమ్మి అప్పటినుండి భగవాన్ రమణమహర్షిగా గుర్తింపబడినారు. వారిపేరు ప్రఖ్యాతులు నలుమూలలా ప్రాకి వారి లీలలు తెలిసికొని భగవాన్ శ్రీ రమణ మహర్షిని స్వామిత్వముగా భావించి పూజించటం జనులు మొదలుపెట్టినారు.

స్వామిత్వము అనగా ప్రభుత్వము, యాజమాన్యము, అధికారం, బాధ్యత అని అర్థం . జనులు భగవాన్ శ్రీ రమణమహర్షిని తమ అధికారిగా

భావించి వారి కర్తృత్వము మరియు బాధ్యత స్వీకరించి ఎన్నో రకములు గా భగవానుని సేవించేవారు . చివరికి అది ఒక ప్రభుత్వము లాగా తయారయినది. భగవాన్ శ్రీ రమణమహర్షి ఎల్లపుడు మౌనముగా ఉంటూ నిరాడంబరుడై వారు ప్రత్యేకముగా వేరు అనే భావము లేకుండా అందరితో కలసిమెలసి సరిసమానముగా ఉంటూ ఉండేవారు . కాని కొందరు భగవాన్ ని పరీక్షించుటకు వచ్చే వారు. మరి కొందరు తమపై భగవాన్ కి ప్రేమఉన్నదో లేదో అనే భావనతో వచ్చే వారుకొందరు . అసలు అంతదూరము నుండి మనము వచ్చాము కదా స్వామి మనల్ని పలుకరిస్తా రో లేదో అనే భావనతో వచ్చేవారు మరికొందరు. శ్రీ రమణ మహర్షి భగవాన్ కదా ఏమి చేస్తారో ఏ చమత్కారాలు చూపిస్తారో ననే జిజ్ఞాసతో వచ్చే వారు మరికొందరు. ఇలా ఎన్నో రకాల భావనలతో కూడి ఆశ్రమంలో గుమిగూడేవారు. భగవాన్ శ్రీ రమణమహర్షి వీరందరిసంకల్పమును ఎరిగినవారై ఉండుటచే ఇలా అనేవారు . "వీరందరి సర్టిఫికేట్ లు కావాలినాకు" ఆశ్రమానికి వచ్చిన వారిలో భగవాన్ని చూసి నమస్కరించేవారు కలరు.భగవాన్ వెంటనే ఇట్లనేవారు "ఒక్క నమస్కారము వలన ఇక వారు చెప్పినది నేను వినవలసిందే . మరియు వారు చెప్పినట్లుగా నేను చేయవలసిందే . యాజమాన్యము అంటే చాలా సుఖమైనదని భావిస్తారు కాని అసలు స్వామిత్వమంటేనే ఇదే . వారు చెప్పినట్లుగా చేయాల్సిందే . ఈ పై పై కనబడుతున్న నాయీ ఆర్భాటములు

అనగా సోఫాలపై కూర్చొనుట, పరుపులపై ఉండుట చూచి జనులు నాకేమని అనుకొనెదరు. కాని వాటి బాధలు మీరెలా తెలుసు కొనెదరు'' అని భగవాన్ శ్రీ రమణమహర్షులు స్వామిత్వము గురించి చెప్తూ ఉండేవారు .

భగవాన్ శ్రీ రమణమహర్షులు వారికి భక్తులెందరో ఎన్నోరకాలు పిండివంటలను తెచ్చి ఆ పదార్ధములను తెచ్చినవారే పళ్ళెములో అందరూచూస్తుండగా పెట్టి వాటిని భగవాన్ ను స్వీకరించమని బలవంతము చేయగా భగవాన్ ఇట్లనినారు . ''మేము తెచ్చామని తెలియాలని అందరిముందు ఇట్లు చేయుచున్నారు. పెట్టినపుడు తిని చెప్పినట్లు ఉంటే తప్ప స్వామిత్వము పోదా '' అని ప్రశ్నించేవారు . ఈ విధముగా భగవానుని జనులు తమ అధికారి గా భావించి సేవిస్తున్నప్పటికి కొందరు స్వామి ని అధికారిగా భావించినప్పటికిని స్వామి యుక్క కర్తృత్వము మరియు బాధ్యతలను తమపై వేసుకుని భగవాన్ కి ఇష్టము లేక పోయినా బలవంతముగా కొన్ని విషయములను నెరవేర్చుటకు కొందరు జనులు యాజమానిత్వము లేక అధికారము వారే తీసుకొని చిత్రముగా వ్యవహరించేవారు. అలాంటి సందర్భములలో భగవాన్ స్వామిత్వమును గురించి ప్రస్తావన తెస్తూ ఉండేవారు. భగవాన్ ఒక యజమానిగా లేదా అధికారిగా ఆశ్రమమునందు ఉన్నప్పటికినీ వారు ఎటువంటి యాజమానత్వము లేదా అధికారత్వము చూపలేదు. అందరు జనులతో సరిసమానముగా ఉంటూ ప్రత్యేకముగా భోజనముచేయుట కానీ ప్రత్యేక

నిబంధనలు కాని చూపక అందరిలో ఒకరి లాగానే ఉంటూ ఉండేవారు. కాని కొందరు మాత్రము భగవానుని యజమాని అయినప్పటికిని యజమానిత్వములేదా అధికారత్వము వారే స్వీకరించి బలవంతము గా భగవానునిపైనే యాజమాన్యము చూపేవారు.

భగవాన్ శ్రీ రమణ మహర్షి మొట్టమొదటి సారిగా అరుణాచలేశ్వరుని దర్శించుకుకొనినపుడు "అప్పా నీ ఆజ్ఞ మేరకు వచ్చినాను " అనెనని తెలుసుకున్నాము.అంటే భగవాన్ శ్రీ రమణ మహర్షులవారు తన యజమాని (అరుణాచలేశ్వరుడు) యొక్క ఆజ్ఞను శిరసావహించి ఆజ్ఞాబద్ధుడై తిరువణ్ణామలై లో స్థిరపడి పోయినారు. ఒకే ఒకసారి ఆ అరుణాచలేశ్వరుని మనసారా కౌగలించు కొనిన పిదప ఎటువంటి నమస్కారములు , ప్రదక్షిణలు, కోరికలు కోరక నిశ్చలమైన ధ్యాన స్థితిలో నిమగ్నులై ఊరకే ఉండి మౌనముగా కనిపిస్తూ లోన అఖండ జ్ఞాన జ్యోతి వేలూగించుకొని సమయానుగుణముగా వారి జ్ఞాన జ్యోతిని బయటకు ప్రసరింపచేసి జనులందరికి వెలుగును చూపినారు .భగవాన్ మళ్ళీ ఆ అరుణాచలేశ్వరుని దర్శించుట కాని , నమస్కరించుటకాని చేయలేదు . ఆ అరుణాచేలేశ్వరునికి మామూలు జనులలాగా నమస్కరించి ఆ నమస్కారము వలన తన యజమాని అయిన ఆ అరుణాచలేశ్వరునిపై స్వామిత్వము చూపక తాను చెప్పినట్లు గా చేయవలెనని తన యజమానిపై నిబంధనలు ఉంచక ఆ అరుణాచలేశ్వరుని తన హృదయములోనే ఆత్మ రూపేణా బంధించుకుని

నిర్మలమైన హృదయముతో నిశ్చలమైన స్థితితో నిరాడంబరుడై నిరహంకారియై తన దేహము నిర్జీవమని తలంచి తన లోనున్న ఆత్మ ను పరి పూర్ణముగా అవగాహన చేసుకుని జనులందరి మధ్యలో సామాన్య మానవుని వలె ఉన్నను, జనులకోసం వారి కోరికలు నెరవేర్చుటకై వారుతెచ్చిన పళ్ళు, ఫలహారములు తీసుకొనినను బాహ్యముగా సామాన్యునివలె కర్మ చేయుచు లోన తాను ఒక ఆత్మ అనే ఎరుకగలిగి తాను చేయు ఎటువంటి కర్మలు వారికి అంటవని ఎరింగి బాహ్యప్రపంచానికి మాత్రము సామాన్యుని వలె కనిపించిన సాక్షాత్ ఈశ్వరుడు భగవాన్ శ్రీ రమణ మహర్షులవారు .

సామాన్యజనులు పై రహస్యమును ఎరుంగక భగవాన్ శ్రీ రమణ మహర్షులవారిపై స్వామిత్వము చూపి వారు [ప్రజలు] తెచ్చిన పళ్ళు , ఫలహారములు మరియు కానుకల వల్ల భగవాన్ లొంగిపోవుదురనే ఆశతో స్వామి కడకు వచ్చిన వారిలో కొందరు కలరు. అట్టివారు భగవాన్ కి ఒక నమస్కారము సమర్పించుకొనిన చో చాలునని పళ్ళు వగైరా ఇచ్చుటచే భగవాన్ ఇట్టి వారి కోరికలను నెరవేర్చెదరని ఉద్దేశ్యముతో ఆ స్వామిని బాధించినవారు కూడా కలరు. మరికొందరు తమకోరికల కోసం కాక పోయినను మూఢ భక్తి చేతను లేదా పిచ్చి ప్రేమతో భగవాన్ శ్రీ రమణ మహర్షులవారిపై స్వామిత్వము చూపి భగవాన్ కు ఇష్టం లేకపోయినను బలవంతముగా తాము తెచ్చిన ఫల పుష్పాలు తోను, కానుక లతోను

భగవాన్ కు అందరిలో సమర్పించుకొనుటకు ప్రయత్నించిన వారు కూడా కొందరు కలరు. కాని భగవాన్ శ్రీ రమణ మహర్షులవారు అటువంటి ప్రయత్నములకు లొంగక అట్టివారిని మందలించేవారు, అయితే ఆ మందలింపుకు కారణమైన రహస్యములను గ్రహించకపోగా జనులు భగవాన్ నిరాకరించిన విధానమును చూచి నిరుత్సాహపడి నిరాశతో మళ్లిన వారు కలరు. కాని స్వామిత్వము గురించి తెలుసుకొనపోవుటచే జరిగిన ఉదంతమే ఇదంతా. అయితే భగవాన్ శ్రీ రమణ మహర్షుల వారిని మనసారా పూజించేందుకు ఎట్టి కోరికలతో కాని ఆశతో కాని రాకుండా భగవాన్ సమక్షమున కాలం గడిపెందుకు వచ్చిన వారుకూడా కలరు అట్టివారు తమ స్వామిత్వము చూపక మౌనంగానే ఉండి భగవాన్ని సేవించే వారుకూడా కలరు . మరికొందరు స్వామి బాటను పూర్తిగా నమ్ముకొని ఉత్తమ శిష్యులుగా మారిన వారు కూడా కలరు .

భగవాన్ శ్రీ రమణ మహర్షుల వారికి తరచు కాళ్లనొప్పి బాధ ఉండేది . ఆ భాద నివారణకు వారి కాళ్ళకు తైలము వ్రాసేందుకు కొందరు సేవకులు పోటి పడి వంతులవారీగా సమయాన్ని కేటాయించుకొని కాళ్ళు ఒత్తుట ప్రాంభించినారు . ఇది చూసిన భగవాన్ ఆ పోటీకి కారణము అట్టి సేవకులకు పుణ్యం పురుషార్ధం లభించుననే ఆశను గ్రహించిన భగవాన్ వారితో “నాకు మాత్రం ఆ పుణ్యం రావద్దా .నా కాళ్ళు కాసేపు నేను ఒత్తుకొంటాను ”ఇందు గ్రహించవలసిన విషయం శ్రీ వారి పాదములను మనసారా ఒత్తుటకు

వచ్చినవారు అందులోకలరు. వారికి భగవాన్ మాటలు వర్తించవు. కాని కొందరు భగవాన్ కాళ్ళను ఒత్తుట వలన పుణ్యం లభించుననే ఆశతో సేవ చేయుటకు వచ్చివంతులవారీగా సమయాన్ని కేటాయించుకొని భగవాన్ పై స్వామిత్వాము చూపి ప్రతిఫలాపేక్షకై సేవ చేసేన వారు కలరు. అట్టి స్వామిత్వము తగదని భగవాన్ మాటలలోని అంతరార్ధం. భగవాన్ కు బలాన్నిచ్చే ఔషదాన్ని దానికి సంబంధించిన దినుసులు గురించి ఒక లేఖ డాక్టర్ గారు వ్రాయగా భగవాన్ “ఔషదమైతే వ్రాశారు కాని డబ్బుకొరకు ఎవరిని అడుగవలెనని వేళకు అందరితో పాటు పట్టేడు మెతుకులు తిని వచ్చే వాడిని ఒకవేళ ఆలశ్యమైనా అన్నం పెట్టనంటా రేమోననే భయముతో ఉంటూ ఉండేవాడికి ఇలాంటి ఖరీదైన మందుకొరకు ఎవరిని యాచించవలెనని పనిచేసే వాళ్ళకు అటువంటి బలమైన మందు అవసరమని తీరికగా తిని కూర్చున్నా నాకు ఎందుకని ” భగవాన్ అనేవారు. దీనిని బట్టి భగవాన్ కు ప్రత్యేకత చూపినచో ఇష్టపడే వారు కారు. పైగా వారు చెప్పిన పై బోధలో భగవాన్ ఒకరిపై ఆదారపడి ఉన్నారని సూచిస్తూ పెట్టేవాళ్ళ చెయ్యి పైనదని , భగవాన్ చెయ్యి క్రిందదని వారు తినేవారు కావుననే పెట్టె వారు చెప్పినట్లుగా వారు నడచుకొనవలెనని స్వామిత్వం అంటే అదేనని మళ్ళీ ఋజువు చేయుటకు భగవాన్ ఆ విధముగా పలికినారు.

అసలు శ్రీ రమణ మహర్షి ఎలాంటి వారంటే వారికొరకు ఎటువంటి

ప్రత్యేకత చూపించినచో అందుకు అంగీకరించని మహనీయులు. భక్తులు తెచ్చిన పుష్పములు , ఫలములు, కొబ్బరికాయలు మరియు హారతులు ఇలాంటివి భగవాన్ కొరకు ప్రత్యేకమైన రీతిలో భక్తులు చేసినచో ఇష్టపడే వారు కాదు. చివరకు జయంతి ఉత్సవాన్ని కూడా అంగీకరించేవారు కాదు . కాని తాన భక్తుల కోరికలను కాదనక వారు చేసేవి గమనిస్తూ కూర్చునేవారు. నిజానికి భగవాన్ శ్రీ రమణ మహర్షి యొక్క తత్వమేమిటంటే ఎక్కడ మౌనమున్నదో అక్కడ భగవాన్ రమణులు ఉంటారు . ఆర్భాటమున్నచోట దూరంగా ఉంటారు. కావున ఉత్సవాలన్నా, పూజలన్నా, ఊరే గింపులన్నా భగవాన్ కి నచ్చదు. చివరకు భగవాన్ అంతిమ రోజులలో వారి ఆరోగ్యము కొరకు చేసిన హోమాలను , గ్రహశాంతి వంటి వాటికి కూడా ఇష్టపడక పోయినను భక్తుల కొరకై ఆ హోమ , హారతి, తీర్థాలను స్వీకరించినారు . వారికి జబ్బుచేసినపుడు తన కిష్టము లేకపోయినను భక్తుల కొరకు ఏ ఔషధమిచ్చినను వేసుకునేవారు . కొందరు భక్తులు భగవాన్ రమణు నికి సాష్టాంగ నమస్కారం చేసినను భగవాన్ వారి వంక చూడక శూన్యం లోకి చూసేవారు .

భగవాన్ దర్బారులో కొందరు అహంతో లేదా అందరిలో గొప్పవాడిననే ఉద్దేశ్యముతో, అందరి ముందు భగవానుని ప్రశ్నించటం విషయము చిన్నదై నప్పటికి గొప్పవాడిననే ఉద్ధేశ్యం ఋజువు కావలెననే చేత ఎంతో సేపు

విషయాన్ని పొడిగించి భగవాన్ తో సంప్రదించే వాళ్ళు ఉన్నారు. కాని ఎవరికేది కావలెనో, ఎవరి అహాన్ని అణచి వేయవలెనో అనే సత్యం ఆ భగవాన్ కి మాత్రమే తెలుసు. ఆశ్రమంలో ప్రతిరోజు మధ్యాహ్నం 12 గం ||ల నుండి 2 వరకు భగవాన్ దర్శనానికి అనుమతినిచ్చేవారు కాదు. చివరకు దాని కొరకై తలుపులు కూడా వేసేవారు. అందుకు భగవాన్ కారణం అడుగగా వారి ఆరోగ్య క్షేమము కొరకే అలా జగుతున్నది అనే వారు . అందుకు భగవాన్ వారి మాటను ప్రక్కుకు పెట్టి హాలు బైట కు వచ్చి కూర్చునేవారు . అనేక మంది భక్తులు రకరకాల ఫలాలను భగవాన్ కు సమయము సందర్భము లేక పోయినను తెచ్చిపెట్టే వారు . వారిని తృప్తి పరుచుటకై వేళకాని వేళలో భగవాన్ తినుటవలన అనేక సార్లు బాధపడినారు .

అయితే అందరు భక్తులు ఇలా చేస్తారనే ఉద్దేశ్యం కాదు. కొందరు స్వామి దర్శనానికై వచ్చి మనస్పూర్తిగా నమస్కరించుకుని వెళ్లిపోయేవారు

ఉన్నారు . కొందరు చమత్కారాల కొరకు వచ్చే వారూ ఉన్నారు . మరి కొందరు కోరికలు తీరవలెనని ఉద్దేశ్యం ఉన్నవారూ ఉన్నారు. అయితే కొందరు మాత్రం భగవాన్ శ్రీ రమణ మహర్షి ని తమ యజమానిగా భావించినప్పిటికి వారి యొక్క కర్తృత్వమును మరియు భాద్యతలను తమపై వేసుకుని భగవాన్ కి ఇష్టము లేకపోయినను బలవంతముగా కొన్ని విషయాలు జరుపుటకు యాజమానిత్వము లేదా అధికారము వారు తమపై వేసుకుని వ్యవహరించేవారు . అలాంటి స్వామిత్వం భగవాన్ కు నచ్చేది

కాదు . కావుననే అలాంటి వారికోసం భగవాన్ తమ నిజ జీవితంలో ఎంతో జాగ్రత్తగా ఉంటూ వారి పరిధి లోనే ఉండేవారు తప్ప పరిధి దాటి ఎప్పుడు బైటకు రాలేదు . ఈ రమణుని బోధ అందరికి వర్తిస్తుంది .

ఒక్క భగవాన్ రమణుని అవతారమే కాక పరమాత్మ ఇతర అవతారము ఎన్ని అయిననూ వారి భక్తు లందరికి వర్తిస్తుంది .స్వామిత్వము గురించి రమణుని బోధ తప్పక పాటించవలెను. అసలు భగవాన్ రమణునికి తమ శరీరము వారికి ఎంత దూర సంబంధమో అనే దానికి నిదర్శనము ఒకసారి వారు ఒళ్ళు తుడుచుకొను చుండగా ఒక భక్తునికి భగవాన్ మోకాలు నుండి పాదాల వరకు తోలు చీరుకుని రక్తం కారు చున్న దృశ్యాన్ని ఆ భక్తుడు చూచి ఆశ్చర్యపోగా, ఆ గాయానికి కారణ మడిగినపుడు భగవాన్ నాకు తెలీదు అని ధూపం వేసే కుంపటిలో నుంచి నిప్పు ఎగిరి కాలుపై పడికాలినట్లుంది అని అన్నారు . అలాంటి తన శరీరానికి భగవాన్ కి ఎంత దూరపు సంబంధమున్నదో తెలుస్తున్నదీ సంఘటనవలన. అటువంటి రమణు నికి ఎటువంటి ఆడంబరా లు ఆర్భాటాలు మరియు అలంకారాలు ఎన్ని చేసినా వారికి నిష్ప్ర యోజనమే. ఇలాంటి ఘటనే ఇంకొకటి చూద్దాం . ఒకసారి ఒక భక్తుడు భగవాన్ తో కాలి బాటన నడుస్తుండగా ఆ భక్తుని కాలు లో ముల్లు గుచ్చుకొనిన వెంటనే భగవాన్ ఆ ముల్లును తీసి వేసినారు. అదే భక్తుడు భగవాన్ కాలులో చూస్తే కొత్త పెద్ద ముల్లు కాక దాని అడుగున

ఎన్నెన్నో పాత ముళ్ళు ఉండుట గమనించినాడా భక్తుడు . భగవాన్ వారి రెండోవ పాదం కూడా చూపించి ఏ ముల్లును తీస్తావు అని

అడిగినారు . దీనిని బట్టి కూడా భగవాన్కి వారి శరీరానికి ఎంత దూరము సంబంధముందో తెలుస్తుంది . భగవాన్ కు ఎన్నో సం ||లు మోకాళ్ళ నొప్పు

లుండేవి. తమ ఆశ్రమ హాలు దాటి వెళ్ళటానికి ప్రయత్నించినపుడు వారి సహాయానికై పరిచారకులు వచ్చినప్పటికి భగవాన్ అందుకు అంగీకరించక వారిని విదిలించుకుని ఒక్కరే ముందుకు నడిచేవారు .

ఒక్కొక్కసారి పడిపోయేవారు కూడా. అయినా వారి సహాయం మాత్రం తీసుకునే వారు కారు .ఇలాంటి చిన్న చిన్న సంధర్భాలలో కూడా భగవాన్ స్వామిత్వం గురించి బోదించే వారు.

భగవాన్ అంటూ ఉండేవారు నమ్రత వలనే అహంకారము పోతుందని .

అహంకారము ఎవరిలోనైతే ఉండదో అటువంటి నిరహంకారి వద్ద నేనుంటానని భగవాన్ బోధించేవారు . అహంకారముతో వారికి చేసే సేవ నిష్ఫలం అనేవారు. కొందరు అహంతో సేవచేస్తూ రుచిగా వండిపెట్టడానికి లేదా తినటానికి తెచ్చేవి భగవాన్ ముట్టేవారుకాదు . పైగా అటూవంటివి చూసి ఎన్నడు సంతోషించలేదు . కారణం అటువంటి వారి మనసులో నేనేకదా భగవాన్కి ఇంతసేవచేస్తున్నాననే భావన ఉంటుందని. ఇలాంటి

స్వామిత్వము భగవాన్కి నచ్చదు . కావుననే అటువంటి సేవలకు భగవాన్ దూరంగా ఉండేవారు . భగవాన్ శ్రీ రమణ మహర్షి సాక్షాత్తు ఈశ్వరుని ప్రతిరూపం . అయినా, వారు ఎన్నడూ వారొక యజమాని యని వారు చెప్పినట్లుగా జరుగునని వారి ఆదిపత్యమును అందరూ అంగీకరించవలెనని వారెన్నడు అలా ప్రవర్తించలేదు . ఒకసారి ఒకావిడ తన కోడలికి సంతాన ప్రాప్తి కై భగవాన్ ని అడుగదలచెను . భగవాన్ అది విని చిరునవ్వుతో వారి

దోసెటను ఆకాశానికి చూపించారు . అనగా దాని అంతరార్థము ఆవిషయము ఆ ఈశ్వరుని ఇచ్చయని . భగవాన్ శ్రీ రమణులు సాక్షాత్తు ఈశ్వారుడైనప్పటికి వారు మౌనముగానే ఆ భక్తురాలి కోర్కె భగవంతుడే తీర్చుననే చూపెనుకాని ఎటువంటి స్వామిత్వము చూపలేదు . భగవాన్ ఒకసారి భోజనము చేయుచుండగా వారికి తియ్యటి పెరుగును పోయటానికి నిశ్చయించు కొనినారు ఒకరు . భగవాన్ అది గమనించలేదనుకుని వారి అన్నంలో పోయగా, భగవాన్ వెంటనే పిలిచి ఎప్పటి లాగా తనకు మజ్జిగను మాత్రమే పోయమని ఎందరెందరో ఈ ఆశ్రమమునకు సమత్వము కొరకు నేర్చుకొనుటకు యత్నించగా, అలాంటి ప్రత్యేకత తగదని మందలించినారు . ఏ చిన్ని విషయములో నైనా భగవాన్ ఇలాంటి విశేష ఆకర్షణలకు లొంగేవారు కాదు . ఇంకొకసారి వారి భోజనములో మజ్జిగపైన గడ్డగా

కనిపించుట చేత మజ్జిగ పోసుకోవటం మానివేసినారు. సమత్వానికి ఎంత ప్రాధాన్యత నిచ్చేవారోతెలుస్తున్నది . మరొకసారి ఆశ్రమ కోపెలకొరకై హారతి

సమయంలో కావలసిన గంటను ఒక భక్తుడు తేగా, భగవాన్ ఈశ్వరుడు కోరేది సంచితమనే కర్పూరాన్ని వెలిగించమని. కాని ఇలాంటి ఆర్భాటాలు కావని భగవాన్ సూచించినారు. మరికొందరు ఈశ్వరునికి ఎంతో ఆర్పణము చేసినామని ప్రగల్భములు పల్కినవారికి భగవాన్ చెప్పిన జవాబు "వారిది అనేది ఏమిఉన్నదని ఆ ఈశ్వరునికి ఆర్పణ చేసేందుకు. ఈశ్వరునిది ఈశ్వరునికే ఇవ్వటమేగా "అని భగవాన్ సూచించేవారు. ఒకసారి ఒక భక్తుడు భగవాన్ కొరకై ద్రాక్ష పళ్ళు తేగా వాటిని చూచిన భగవాన్ "ఇవన్నీ ఎందుకు మామూలుగా ఉంటేచాలు. నమస్కారాలు మరియు మన్ననలు అన్నీ ఒట్టి వేషాలు మాత్రమే. మనస్సు నిర్మలంగా ఉండాలి. ఇక్కడికి వచ్చేటప్పుడు భక్తి వినయాలతో వస్తారు . కానీ తరువాత సర్వము వారిదేనని భావించి, వారి అధికారమును చూపి వారి ఇష్ట ప్రకారము వారు చెప్పినట్లుగా భగవాన్ వినా లని వారి ఉద్దేశ్యం . ఒక్క నమస్కారం చేశారంటే " మేము నమస్కారం పెట్టము కదా మా తప్పులకు ఇక మీరు ఏమీ అనటానికి వీలులేదని అర్థం . ఇలా స్వామిత్వాన్ని గురించి ఎంతో చక్కగా సమయము మరియు సంధర్భోచితంగా భగవాన్ వారి బోధనలలో ఎన్నో సంఘటనలలో సూచిస్తూ వచ్చారు . ఇది భక్తులను కించపరచుటకు కాదు, కాని భక్తులమేలు కొరకే. అహంరాకూడదనే ఉద్దేశ్యంచేత భగవాన్ అట్లు ప్రవర్తించేవారు . అహమున్నచోట ఈశ్వరుడు ఉండడనే సత్యాన్ని బోధించుటకే భగవాన్ అలా ప్రవర్తించేవారు .

భగవాన్ కి చారు చేతిలో పోసికొని త్రాగటం అలవాటు ఉండేది . ఒకసారి వారు చారు తాగిన పిదప మళ్ళీ పోయగా, వారు దానిని త్రాగి మర్నాడు నుండి ఇక చారు వారు చేతిలో పోయవద్దని చెప్పి అన్నం గుంట చేసి ఎంతచారు పడుతుందో అంతే చారు పోసుకునేవారు. కారణమడుగగా తక్కిన వాళ్ళు చారుకోసం కాచుకొని ఉన్నారని వాళ్ళకు పోసి నాకు పోయమనేవారు. వారికి ప్రత్యేకంగా శ్రద్ద చూపించటం భగవాన్కి ఏ మాత్రమూ ఇష్టంలేదు . భగవాన్ వంటింట్లో ఎంతో పని చేసేవారు,కూరలు తరిగేవారు , పప్పు రుబ్బేవారు, వంట వండేవారు. ఒకసారి కూర ముక్కలు చింది భగవాన్ కాలివేలుపై పడుటచే వారి కాలివేలు బొబ్బ వచ్చినది. అది చూచి ఒక భక్తురాలు ఆ గాయానికి కారణ మడుగగా “నేను ఉంగరం చేయించు కున్నా” అన్నారు భగవాన్ . వారు ఎంత గొప్ప యెగియో కదా. వారి ఒంటిపై ఎటువంటి ఆభరణాలు కనిపించవు. అలంకార దుస్తులు ఉండవు. ఒక్క గోచీ తప్ప వారు దేనికీ ప్రాధాన్యత ఇచ్చేవారు కాదు. వారికి ఒంటిపై కల్గిన గాయాన్ని ఉంగరంతో పోల్చుకున్నారంటే వారికి శరీరధ్యాస లేదా శరీరభాద అనేది లేవని తెలుస్తుంది.

ఒకసారి ఒక భక్తుడు తన కలలో పార్వతి కనపడి “నా బిడ్డ కాఫీ తాగటం మానివేసినాడు కావున నువ్వు వెళ్ళి కాఫీ ఇమ్మని చెప్పిందని ” భగవాన్ కు కాఫీ ఇవ్వగా, భగవాన్ మాత్రం వాడు కాఫీ మానివేసినారని ఆమె మునుపు కూడా కలలో ఇలాగే చెప్పిందని అలా చెప్తూవారి

నియమాలను తీసేస్తుందని అన్నారు భగవాన్. భగవాన్ ఏ పదార్ధాన్ని కూడా వృధా చేసేవారుకాదు . ఎంతో జాగ్రత్త వహించేవారు . ఏ కారణం చేతవారికి ప్రత్యేకంగా ఇది మంచిది ఇది బావుంది ఇది భగవాన్ కి వండిద్దాం అని ఎవరైనా అనుకున్నచో భగవాన్ దానిని నిరాకరించేవారు. భగవాన్ గిరిప్రదక్షిణం చేసి ఆశ్రమానికి వచ్చినపుడు కాళ్ళు కడుక్కునే అలవాటుండేది. ఆ సమయం లో కొందరు భక్తులు వారి పాద తీర్ధం కొరకై కాచుకుని ఉండే వాళ్ళు. అది గమనించిన భగవాన్ కాళ్ళు కడుక్కోవటం మానివేసినారు. మరికొందరు భగవాన్ భోజనం చేసిన విస్తరిలో భోజనం చేయుటకు పోటీపడేవారు .అలాగే వారు చేయి కడుకున్న గిన్నె లో నున్న నీళ్ళ కొరకు పోటి పడేవారూ ఉన్నారు . ఒకసారి భగవాన్ భోజనం చేయుచుండగా ఒక అమ్మాయి వచ్చి ఉండుట చూసి భగవాన్ కారణం

అడుగగా, ఆ అమ్ముయి తీర్ధం కొరకు అని జవాబు చెప్పినది. భగవాన్ చేయికడుక్కున్న నీళ్లని తెమ్మని ఆ అమ్మాయిని పంపినారని గ్రహించిన భగవాన్ ఆనాటినుండి తన విస్తరిని వారేమడిచి బైట పడేసి అక్కడే చేయికడుక్కునేవారు భగవాన్ తన దేహానికి సేవ చేయటం కన్నా వారు బోధించిన ప్రకారం నడుచుకోమని అన్నారు . భగవాన్ శ్రీ రమణ మహర్షి ఎవరైనా ఏదైన పనిచేసినపుడు, ఆ పని చేసిన భక్తుడు భగవాన్ చూస్తూన్నాడా లేదా అనే వారి విషయంలో భగవాన్ చూసేదిమటుకు ఆ భక్తుని శ్రద్ధ మాత్రమే . అలాంటి శ్రద్ధ లేకుండా భగవాన్ మెప్పు కోసం

చేసేదేదైనా భగవాన్ అంగీకరించేవారు కాదు . ఒకసారి ఒక భక్తురాలు రుచికరమైన కూర చేసినపుడు అందరూ ఆ వంట పదార్థాన్ని తిని ఆనందించారు. భగవాన్ మటుకు, ఆ కూరను ఒక్క ముద్దగా నోట్లో వేసుకుని మింగేశారు . ఆ భక్తురాలు భగవాన్ చర్యను చూసి అంతకష్టపడి చేసిన పదార్థాన్ని అలా తినటం భావ్యము కాదని అనుకున్నది . మళ్ళీ ఆ కూరను వడ్డిస్తానన్నా భగవాన్ ఒప్పుకొనలేదు . మర్నాడు భగవాన్ కొందరితో ఇలా అన్నారు. "నేను కూరతినలేదని నొచ్చుకొన అవసరం లేదు. తను శ్రద్ధగా చేసింది . నేను తిన్నట్లే " .అలాగే స్కందాశ్రమంలో ఉన్న రోజులలో ఒక భక్తుడు భగవాన్ కి ఆకుపచ్చని గంజాయి ఆకుల ఉండలు

వ్వగా భగవాన్ తిని ఎర్రటి కళ్లతో కూర్చుని ఇట్లని నారు. "భక్తులు ఇచ్చినదేదైనా తీసుకోవలసిందే". ఇలాంటి సంఘటనలు భగవాన్ ఎన్నో ఎదుర్కొనినారు . స్వామిత్వం గురించి వాటి పరిణామములు మరియు బాధలు ఎదుర్కోవలసి వస్తుందని భగవాన్ ఎన్నో సందర్భాలలో సూచి స్తూనే వచ్చారు. భగవాన్ శ్రీ రమణ మహర్షి నేలమీద కూర్చోవటం చూచి వారి కొరకు ఒక నల్ల చెక్కమంచాన్ని తెప్పించుటకు భక్తులు సిద్ధమైనారు. అందుకు భగవాన్ ఇట్లనినారు "అందరూ చేసేది నేను చేయటానికి వీలు లేదు. అందరి మల్లే నేను క్రింద ఎందుకు కూర్చో కూడదు. ఇక మీదట ఆ నల్ల చెక్కమంచముపై కూర్చోవాలిట . నేను ఈ చెట్టు క్రింద కూర్చున్నా , పెంటకుప్ప మీద కూర్చున్నా నాకు హాయిగానే ఉంటుంది . కాని నా

ఇష్టమొచ్చినట్లు ఉండనీయరు . డ్రస్సులేని పోలీసులు వీళ్ళు. కావలి కాసేజైల్లో ఉన్నానిక్కడ "అని అంటూ స్వామిత్వాన్ని గుర్తు చేస్తూ ఉండేవారు.ఇంకొకసారి ఒకతను వచ్చి భగవాన్ తో "ఒక మహనీయుడు భూమిపై అవతరించ బోతున్నాడు , వారికోసం అందరూ తయారు కావాలి . దాన్ని గురించి మికేమైనా తెలుసాఅని అని ప్రశ్న వేయగా, భగవాన్ అందుకు నాకేం తెలీదు

ప్పుడున్న మహనీయుల సంగతి తెలుసుకోక రాబోయే మహనీయుల కోసం తయారుకావడం చిత్రం . ఇలాంటి చిత్రమైన సంఘటనలు ఎన్నెన్నో భగవాన్ ఎదుర్కొన్నారు. భగవాన్ ని అడగకుండా రాత్రి తొమ్మిది గంటల కల్లా వచ్చిన వాళ్ళు బైటకు వెళ్ళలనే నియమాన్ని ఆశ్రమంవారు పెట్టగా, అలాగే మధ్యాహ్న సమయాన భోజన మయునా పిదప 2-30 వరకు తలుపులు వేయుట భగవాని ఇష్టము లేకుండేను.భక్తుల కోసం భాగవనే బయటకు వచ్చి కూర్చునేవారు . భగవాన్ అనేవారు "నాకోసం వచ్చే వాళ్ళకి దర్శనానికి వేరే సమయమేమిటి . వారిని రానీయక పోతే నేనే వారిని కలుస్తా. మీ తలుపులు మీరే వేసుకోండి అని అన్నారు . మరొకసారి చనిపోయిన కొడుకుని ఒక తల్లి భగవాన్ వద్దకు తీసుకుని వచ్చి తనపుత్రుని బ్రతికించమని బ్రతిమలాడేను. అందుకు భగవాన్ ఏమీ మాట్లాడలేదు . వాళ్ళు వెళ్ళి పోయినాపిదప భగవాన్ ఇట్లనినారు . "విశ్వాసముతో చాలా దూరము నుంచి వచ్చారు. కాని ఒకర్ని బ్రతికిస్తే ఈ బతికించట్టానికి అంతం

ఉంటుందా?". మరొకసారి సాంబారు లో కందముక్కలు ఉడక లేదని తద్వారా దురద వస్తుందనే ఉద్దేశ్యంతో భగవాన్ కు వడ్డించలేదు . అందుకు భగవాన్ " తక్కినవారికి దురద ముక్కలు వడ్డించవచ్చునా?" అని అన్నారు . వారిని ప్రత్యేకంగా చూచిన యెడల ఒప్పుకునే వారు కారు. సమత్వం వారి ఉద్దేశ్యం స్వామిత్వం పట్ల దూరంగా ఉండేవారు. ఇంకొకసారి, ఒక భక్తుడు భగవాన్ ని "తమ విస్తట్లోంచి కొంచెం ప్రసాదం పెట్టండి" అని అన్నప్పుడు భగవాన్ " నీకు ఇస్తే తక్కినవారు అడుగుతారు. అందరికి పెడితే తినటానికి నాకేమీ మిగులుతుంది" అని అన్నారు. దీనిని బట్టి భగవాన్ భక్తులందరిని సమానంగా చూసే వారని ఒకరిని పత్యేకంగా చూడటం ఎన్నడూ జరుగలేదు వారి విషయంలో .

మనుష్యుల యొక్క గొప్పతనాన్ని బట్టి సదుపాయాలు జరగటం భగవాన్ కు ఇష్టము లేదు. భగవాన్ కోసం వచ్చే వారెవరో, భోజనాల కొరకు వచ్చే వారెవరో, తెలియ కుందనే ఉద్దేశ్యంతో భగవాన్ ఒకసారి ఆశ్రమంలో భోజనం వడ్డించవద్దని దానికి బదులుగా సాంబారు మరియు పెరుగన్నం పొట్లాలు కట్టించి ఇమ్మని తద్వారా భగవాన్ కొరకు కాక భోజనానికి, దాని రుచికి మనుష్యులు చేరుతున్నారని ఘోష ఉండదని అన్నారు . అలాగే ఒకావిడకి ఇది వరకు ఏ పిల్లవాడు పుట్టినను చనిపోతూ వచ్చారు. చివరకు ఒకపిల్లవాడు పుట్టగా, ఆ పిల్ల వాడికి జబ్బు చేయుటచే భగవాన్ సమక్షమున వచ్చి పిల్లవాడి ఒంటిపై విభూది రాయమని కోరినది . భగవాన్

నిరాకరించినను, బలవంతము చేయుటచే భగవాన్ ఆ భక్తురాలి కోరిక ప్రకారం చేయగా , భగవాన్ తాకిన మర్నాడే ఆ పిల్లవాడు చనిపోయినాడు . ఆ తల్లి ఎంతో దుఃఖించగా, భగవాన్ ఇట్లనినారు " ఇప్పుడు ఏడిస్తే ఏమి ప్రయోజనం? గణపతిశాస్త్రి అన్నట్లు పిల్లలను భగవాన్ చే తాకిస్తే ఇక వెంటనే మోక్షమని ". భగవాన్ లెక్కలు చాలా చిత్రంగా, కనిపెట్ట లేనివిగా ఉంటాయి. వారి లెక్కప్రకారం ఏది జరుగవలసినదో అది జరిగే తీరుతుంది . మనబోటి వారు మామూలు లెక్కలే తప్పులు వేసే మనలాంటి వాళ్ళకి ఇక భగవాన్ లెక్కలు ఎప్పుడు అర్ధమవ్వాలి . అలాగే మరొ కసారి ఒక దంపతుల ముద్దుల కొడుకు మరణించిన పిదప, ఆ దంపతులు భగవాన్ కడకు వచ్చి తమ పిల్లవాడి పై నున్న మమకారాన్ని చెప్పుకుని వచ్చే జన్మలోనైనా తన కొడుకుని చూస్తామా? అని ప్రశ్నింపగా భగవాన్ "తప్పకుండా చూస్తావని" చెప్పగా వారు వెళ్ళి పోయిన పిదప భగవాన్ అక్కడున్న వారితో ఇట్లనినారు . "అట్లా చెప్పకపోతే వారి విశ్వాసము పునాదులతో కదిలిపోతుంది. గీతలో చెప్పినట్లుగా అర్హతను బట్టి జ్ఞాన మివ్వాలి . సిద్ధం కానీ వారికి వేదాంతం బోధిస్తే వారి కున్న విశ్వాసం నాశన మవుతుంది " అని అన్నారు. ఇలాంటి చిత్రవిచిత్రమైన సంఘటనలు భగవాన్ ఎన్నెన్నో చెప్పినారు. స్వామిత్వం గురించి ఎరుకలో ఉంటూ ఎప్పటి కప్పుడు భగవాన్ జాగ్రత్తగా భక్తుల వద్ద ఉంటూ ఉండేవారు.

ఒకసారి భగవాన్ భోజనాల దగ్గర వాంతి చేసుకొనెను . భగవాన్ ఆ సమయములో నారింజ రసము త్రాగినచో బాగుండునని కాని ఎవరినడగాలని మరియు ఎవరు తీసుకువస్తారని? అనుకొనగా అదే రోజు మధ్యాహ్నం 12 నారింజ పళ్ళు తెచ్చారని, ఒకరు చెప్పగా ఒక నారింజ పండు తెచ్చి సగం భగవాన్కి సగంలో సగం కృష్ణస్వామికి మిగిలినది రామ చంద్రయ్యకి అనుకొనగా, కృష్ణ స్వామి భగవాన్ కి తెలియకుండా 3 నారింజపళ్లు తెచ్చెను. ఒకటి కోసి భాగాలుపంచగా మిగిలిన భాగాల కొరకై తక్కిన వారు వంతు పడ్డారు .భగవాన్ తనవాంతి వలన ఇబ్బంది కలిగినదని అనుకొనెను. కాని తక్కిన వారు పండ్ల గొడవలో మునిగిపోయినారు . ఒకసారి ఒక భక్తుడు ఒక వెండి డబ్బా తెచ్చివ్వగా భగవాన్ దాన్ని ముట్టనయినా ముట్టలేదు . పైగా తెచ్చిన వారికి తిరిగి ఇచ్చేసినారు . అలాగే ఒక భక్తురాలు తనకు కాళ్ళు ముడుచుకుని కూర్చొనుటకు ఇబ్బంది వల్ల భగవాన్ ముందు కాళ్ళు చాచి కూర్చోనగా భగవాన్ సేవకుడు ఒక అతను ఆమెను మందలించగా అది చూచిన భగవాన్ వారు కూడా కళ్ళు ముడుచుకొని గంటల తరబడి కూర్చున్నారు. మిగిలిన భక్తులు భగవాన్కి కాళ్లనొప్పి వస్తాయని కాళ్ళు చాపుకొని కూర్చోన మనగా భగవాన్ అందుకు "హాలులో అందిరికి ఒకటే మాట "అని అన్నారు. స్వామిత్వానికి ఎంత దూరంగా ఉండే వారోకదా. భగవాన్ ఆరోగ్యం కోసం ఎందరో భక్తులు కాళ్ళ నొప్పుల కొరకు, బలానికి కొరకు, ఒంటికి రాసుకునే తైలాలు మరియు రకరకాల మందులు పోస్ట్ లో

పంపించేవారు . భగవాన్ వాటినన్నింటిని ఒక పెద్ద బుడ్డిలో పోసి రోజుకొక గరిటేడు వారికిమ్మని కోరారు . భక్తులు భగవాన్ని అదేమిటని ప్రశ్నింపగా "అందరిని ఎట్లు తృప్తి పరచాలి? కలిపి త్రాగేస్తే సరిపోతుంది"అని అన్నారు . ఇంకొకరు ఆశ్రమంలో హెచ్చు తగ్గులు చూపుతున్నారని భగవాన్ కి చెప్పగా భాగవాన్కి శ్రేష్ట మైన కాఫీని ఇచ్చి మిగిలిన వారికి నీళ్ళ కాఫీ ఇస్తూన్నారని అనగానే భగవాన్ తన చేతిలో నున్న కాఫీ గ్లాసును ఫిర్యాదు చేసిన అతని కిచ్చి తన చేతిలో నున్న కాఫీ గ్లాసును భగవాన్ తీసుకున్నారు . ఆయనకి భగవాన్ ఇచ్చింది కాఫీ కాదు . కషాయము అది కేవలం భగవాన్ మాత్రమే తాగగలరు .

భక్తుల కొరకు భగవాన్ చికిత్స చేయించుకొనినారు . అదే మనగా ఒకసారి భగవాన్ శ్రీ రమణ మహర్షి పడి దెబ్బ తగిలించు కున్నారు. భక్తులు హడావిడి పది వైద్యుని పిలవటానికి నిశ్చయించు కొన్నప్పుడు భగవాన్ అందుకు అంగీకరించలేదు. ఒక భక్తురాలు ఏడ్చుటచేత భగవాన్ "పిలవండి డాక్టర్ ని. నాకిక స్వతంత్ర్యం లేదు " అని అన్నారు . ఒకసారి ఒక భక్తుడు ఖరీధైన పెన్సిళ్ళ ను భగవాన్ కి ఇచ్చారు , భగవాన్ వాటిని జాగ్రత్తగా దాచి ఉంచమని మరొక భక్తునికి చెప్పి ఇచ్చినారు. భగవాన్ ఇట్లనినారు "మనసొంత పెన్సిళ్ళు ఎక్కడ ఉన్నాయె చూడండి". మరొక భక్తుడు భగవాన్ తో ఇవన్నీ మాత్రం సొంతము కాదా ? అని ప్రశ్నింపగా భగవాన్ దానికి బదులుగా "ఇవన్నీ ఖరీదైనవి . ఎవరైనా ఎత్తుకుపోతారు. భగవాన్

అందరికీ ఉమ్మడియే కదా. భగవాన్ కని అంత ఖరీదు పెట్టి తచ్చామే, పోయిందే అని మీరు అనుకోవచ్చు. కావున అదంతా ఎందుకు. ఇవన్నీ గొప్పవారు వాడేవి. మనమేమి పరీక్షలు పాస్ అవ్వాలా?ఉద్యోగాలు చేయాలా"అని భగవాన్ అన్నారు. భగవాన్ ప్రతిచిన్న విషయంలో కూడా స్వామిత్వం విషయంలో జాగ్రత్త వహించేవారు. ఒకసారి భగవాన్ బాగా చిక్కిపోయినారని, ఒక భక్తురాలు భగవాన్ కొరకై జామపండ్ల ముక్కలు చేసి ఉప్పూకారం కలిపిచ్చినది . భగవాన్ అందుకిలా అన్నారు . "ఎవరు చిక్కింది. మీరా?నేనా?తూకం వేస్తే తెలుస్తుంది . ఇటు వంటి అలవాటు నాకెందుకు కావాలంటే మీరే తినండి " అని అన్నారు . మరొక భక్తుడు భగవాన్ తో "స్వామి మీరీ మధ్య చారు మరియు మజ్జిగ త్రాగటం మానినారెందుకు? అని అడుగగా భగవాన్ అందుకు "వడ్డన సమయంలో జరిగే లక్షణం చూస్తే నీకే తెలుస్తుంది . నా దగ్గరకు వస్తే గరిటె నిండుగా మునుగుతింది . పక్క వానికి సగానికి మునుగుతింది " అని అన్నారు . దానికా భక్తుడు పోనీ పళ్ళ రసమైనా తీసుకోండి . అనగా దానికి "ఎలా వీలు పడుతుందని" భగవాన్ అనగా ఆ భక్తుడు ఇక్కడేన్నో పండ్లు ఇస్తారు కదా అందుకు భగవాన్ "ప్రక్కవారి నోదిలి పెట్టితీసుకొనవలెనా?" అని అన్నారు. ఆ భక్తుడు అంతటితో ఆపక, పోనీ అందరికీ ఇస్తే అని ప్రశ్నింపగా భగవాన్ అందుకు "అందరికీ ఇచ్చేందుకు మనకి ఏముందిక్కడ. స్వామికి నైవేద్యం

అన్నట్లు చూపి తీసుకుని పోతారు. లోనదాచి తాళం వేస్తారు . ఆ తాళం చెవులు అధికారికి స్వాధీనం కావున మనకు స్వతంత్ర్యం లేదు''.

స్వామిత్వం అంటే ఇదే అని అన్నారు . మరొక భక్తుడు పచ్చి మిరియాలు, కరక్కాయ, నిమ్మ మరియు ఉప్పు నూరించి కట్టిన మాత్రలు భగవాన్ కిచ్చినారు . అందుకు భగవాన్ ఇదెక్కడిది అని అడుగగా ఆ భక్తుడు రెండు వారాలక్రితం ఎవరో భగవాన్ కొరకు తెచ్చి ఇచ్చి నారని జవాబు చెప్పెను, అందుకు భగవాన్ ఇట్లనినారు. ''ఇప్పుడు జ్ఞప్తికి వచ్చిందా?నేనడిగితే ఇద్దామనుకున్నావా?ఒక వేల అడిగినచో భగవాన్ అన్నీ అడగటం ప్రారంభించారనుకుంటావు . అసలు స్వామికి మనమీద ప్రేమ ఉన్నదా లేదా . మనల్ని పలకరిస్తారా అని మరికొందరు అనుకొనెదరు . ఇటువంటి వారందరి సర్టిఫికేట్ కావాలి నాకు. ఒక్క నమస్కారం చేశారంటే చాలు, వారు చెప్పినట్లు వినాలి చేయాలి . స్వామిత్వమంటే సుఖమనుకొంటారు . ఇదుగో ఇదే స్వామిత్వం''. అని అన్నారు . భగవాన్ సాష్టాంగ నమస్కారానికి అర్థం ఇలా చెప్పారు. ''సా-అష్ట-అంగ నమస్కారం అనగా రెండు చేతులు, రెండు కాళ్ళు,రెండు భుజాలు,వక్షస్తలం , మరియు లలాటం . ఈ ఎనిమిది అంగాలు భూమికి ఆనించి నమస్కరించాలి . దీని భావన ఈ మన్ను మన్నుతో చేరుతుంది. నేను నేనుగా ఉంటాను అని విచారించి తెలుసుకోవాలి . ఇది కాకుండా ఒట్టోట్టి నమస్కారాలు, సాష్టాంగ నమస్కారాలు చేసిన చో ఏమి లాభం? అలాంటి వారంటే నాకు భయం. వాళ్ళకి అణిగి ఉండాలి. చెప్పినట్లు

వింటు వారి కోర్కెలు తీర్చాలి. వారి మనస్సు తెలుసుకుని వర్తించాలి . వారికి మటుకునమస్కారం చేస్తే చాలు. మనమీద అధికారం వచ్చేస్తుంది", అని అంటూ భగవాన్ ఈ విషయములో ఈశ్వరుని గురించి కూడా చెప్పారు . "మనబోటి వారం ఇట్లా ఉంటే, ఆ ఈశ్వరుడు ఎందరికి అణిగి ఉండాలో ? . ఎందరి మాట వినాలో ?. ఎందరి కోర్కెలు తీర్చాలో?. కావున ఎవరైనా నమస్కారం చేయకుండా ఉంటే నాకు పరమసంతోషం" అని అన్నారు .

భగవాన్ మరొక సారిలాఅన్నారు "నేనేం ఉద్యోగం చేసి నెలకు జీతం తెస్తు న్నానా?లేదా వ్యాపారం చేస్తున్నానా? లక్షలు సంపాదిస్తున్నానా?నాకేది కాసు? దాహం కావాలన్నా నీళ్ళను మిమ్మల్ని అడుగవలసిందే . ఒక వేళ వంటయింటిలోకి వెళ్ళి అడుగుదామంటే, ఈ స్వామి అధికారం చేయటం ఆరంభించినాడు అని అనుకుంటారు . కావున మనకేది స్వతంత్ర్యం ". మరొక సారి జావలో ఉప్పుకావలసి వచ్చినది. భాగవాన్ ఆ విషయం భక్తులతో ఇట్లనినారు. "ఉప్పు ఉంటే జావలో బాగుండును . కాని కొందామంటే కాసేది . పోనీ ఎవరి సైనా ఉప్పు కావాలని అడుగుదా మనుకుంటే ఉప్పడిగిన నోట పప్పడగాలి . పప్పదిగితే పాయసం కావాలనిపిస్తుంది,కావున ఆ తలపే కూడదని అలాగే త్రాగాము". అని అన్నారు భగవాన్.

ఇలా ఎన్నో సందర్భాలలో భగవాన్ శ్రీ రమణ మహర్షి స్వామిత్వం విషయం పై జాగ్రత్త వహించినారు. ఈ స్వామిత్వం చెప్పటంలో భక్తులను . కించపర్చే ఉద్దేశ్యం కాదు. కాని భగవాన్ శ్రీ రమణమహర్షి స్వామిత్వం

గురించి చేసిన బోధల విషయంలో ప్రతి వారు జాగ్రత్తగా గ్రహించినచో , వారి మేలు కొరకే తప్ప వారిని కించపరుచుటకు కాదని అర్ధమవుతుంది. భక్తులు రకరకాల వ్యక్తిత్వంతో ఉండుట సహజం . అందరూ ఏ కోర్కెలు లేకుండా మహా పురుషుల దగ్గరకు రావడం జరగదు. కోర్కెలున్న వారు మరియు లేనివారు కూడా ఉంటారు. కాని భగవాన్ ఉద్దేశ్యం స్వామిత్వాన్ని చూపించి మహా పురుషులను ఆకట్టుకోవలెనని ప్రయత్నించ కూడదు , అందుకే భగవాన్ ఒక సందర్భంలో “ మా బోటి వారికే స్వామిత్వం విషయంలో ఇంత కష్టమైనచో, ఇక ఆ పరమేశ్వరుడి విషయంలో ఎంత కష్టమో కదా” అని అన్నారు. అనగా అనునిత్యం ఎంతో మంది సర్వేశ్వరుని ప్రార్ధిస్తూ ఎన్నో కష్టాలను లేదా కోర్కెలను ఆ సర్వేశ్వరునికి చెప్పటం జరుగుతున్నది. మరి ఆ సర్వేశ్వరుడు ఇలా ఎంత మందిని తృప్తి పరచవలెనోకదా?. భగవాన్ ఉద్దేశ్యం నమస్కారముల తో మహా పురుషులను ఆకర్షించుటకు ప్రయత్నించవద్దని ఒక్క నమస్కారం పెట్టుట వలన ఇక ఆ మహా పురుషుని పై అధికారం చలాయించుకుని ప్రతిఫలం కొరకు ఆశించకూడదని భగవాన్ ఉద్దేశ్యం . మహాపురుషుల కొరకు విలువైన వస్తువులతోను లేదా ఫలములు, పుష్పాలు, వస్త్రాలు, ధనము ఇలా ఆడంబర విషయాలతో మహా పురుషులులను తృప్తి పరచవలేననే ఉద్దేశ్యంతో వచ్చిన వారికి భగవాన్ బోధనజ్ఞప్తికి తెచ్చుకుని అలాంటివి చేయకూడదని తెలుస్తుంది. ఎల్లపుడూ మహా పురుషుల వద్ద నిశ్చల మనసుతో మనస్పూర్తిగా దర్శించుకొనుటకు

రావాలి. భగవాన్ చెప్పినట్లుగా మహా పురుషుల ఎదుట పదేపదే నమస్కారములు చేయరాదు . భగవాన్ చెప్పినట్లు గా సాష్టాంగ నమస్కార విధానము తెల్సుకుని దాని తాత్పార్యమును మనసున అనుకొని, ఆ మహా పురుషుల ఎదుట సర్వశ్య శరణాగతి చేయవలెను . ఎన్ని కష్టాలున్నను, కోర్కెలున్నను, భక్తుడు స్థిర మనసుతో మహా పురుషుల దర్శనానికి వచ్చి మనస్ఫూర్తిగా నమస్కారము చేసినచాలు . ఆ మహా పురుషుని రూపాన్ని సదా ఆ భక్తుని మనస్సులో బంధించు కొనిన యెడల ఇక ఆ భక్తుని భారము ఆ మహాపురుషుడు తీసుకుని బాధ్యత వహించుట సత్యము. భగవాన్ శ్రీ రమణ మహర్షి కూడా అరుణాచలమునకు వచ్చినపుడు ఒకే ఒక్కసారి ఆ అరుణాచలేశ్వరుణ్ణి దర్శించుకుని "అప్పా నీ ఆజ్ఞ మేర కు నేను వచ్చినాను" అని ఆ పరమేశ్వరుణ్ణి మనస్పూర్తి గా ఆరాధించి తన మనస్సున ఆసర్వేశ్వరుని తన కౌగిటిలో బంధించుకొనెను. ఇక ఆ తరువాత భగవాన్ ఆ అరుణాచలేశ్వరుని దర్శనానికి వెళ్ళుటకాని, నమస్కరించుట కాని చేయలేదు. స్వామిత్వం ఆ పరమేశ్వరునిపై చూపలేదు. స్వామిత్వం గురించి మరియు శ్రీ రమణ మహర్షి బోధించిన విషయాలను భగవాన్ శ్రీ రమణ మహర్షి పెక్కు గ్రంధములలో విషయాలను సేకరించి పైన చెప్పబడినవి. భగవాన్ బోధలలో స్వామిత్వం విషయం చాలా ముఖ్యమైనది . అది అందరికి తెలియాలని ఉద్దేశ్యంతో మరియు భగవాన్ బోధన అడుగు జాడలలో ప్రతివారు నడవాలని నా ఉద్దేశ్యం కావుననే ఈ స్వామిత్వం .

భగవాన్ బోధనలు ఎల్లపుడూ జ్ఞప్తికి తెచ్చుకుంటూవారి నారాధిస్తూ ప్రతి అడుగు వేస్తూ 'ఓం నమో భగవతే శ్రీ రమణాయ ' అని తలుస్తూ ముందుకు

ప్రయాణిద్దాం . భగవాన్ శ్రీ రమణ మహర్షి అందరి విషయాలలో సమత్వం చూపేవారు . కావున వారి ఆశీస్సులు అందరికి ఉంటాయి .

అరుణాచల శివ

కోటంరాజు శ్రీ నివాసరావు,

స్ట్రీట్ నెం -1,

H.NO-17-1/17,

లేక్ వ్యూ కాలని ,

ఫీర్జాది గూడ ,

ఘటకేసర్ మండలం ,

రంగారెడ్డి జిల్లా ,

హైదరాబాద్ -98 ,

సెల్-9346823570

8978307143.